

# GVMC e-Newsletter

*A Monthly e - News letter of Greater Visakhapatnam Municipal Corporation - April 2016*

## క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు

- మానవవనరులశాఖామాత్యులు గంటాశ్రీనివాసరావు

- త్వరలో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక స్పోర్ట్స్ పాలసీ రూపకల్పన
- కేబినేట్ సబ్ కమిటీని ఐదుగురు మంత్రులతో ఏర్పాటు
- విశాఖలో జాతీయ క్రీడలు నిర్వహించేస్థాయిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్
- వచ్చే ఒలింపిక్స్‌కు ఏ.పి బిడ్డింగ్‌లో పాల్గొనెలా కృషి
- మే 5 నుండి 28 వరకు జివియంసి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు
- 40 రకాల క్రీడలను 235 కేంద్రాలలో నిర్వహణ
- 4000 మంది క్రీడా కారులకు శిక్షణనివ్వడానికి ఏర్పాటు

- క్రీడలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నట్లు రాష్ట్ర మానవవనరులు శాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రభుత్వ అతిధిగృహం (సర్క్యూట్ హౌస్) లో బుధవారం ఆయన పత్రికా సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక క్రీడా పాలసీని రూపకల్పన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం ఐదుగురు మంత్రులతో సబ్ కమిటీ ఏర్పాటు చేశారని గురువారం సబ్‌కమిటీ క్రీడా విధానం రూపకల్పన కోసం సమావేశమవుతుందని వెల్లడించారు. విశాఖను జాతీయ, అంతర్జాతీయ క్రీడా హబ్‌గా రూపొందించడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు. వచ్చే ఒలింపిక్స్‌కు ఏ.పి బిడ్డింగ్‌లో పాల్గొనే అర్హత సాధించడానికి అన్ని చర్యలు తీసుకొంటున్నట్లు పేర్కొన్నారు.

జివియంసి పరిధిలో వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను మే 5 నుండి 28వ తేదివరకు నిర్వహించడం పట్ల అభినందించారు. 20 రోజుల పాటు 235 కేంద్రాలలో 40 ఈవెంట్స్‌లో 4000 మందికి వివిధ క్రీడలలో శిక్షణనివ్వడానికి 235 మంది కోచ్‌లతో శిక్షణ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మే 5వ తేదీన - 28వ తేదీన స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ప్రారంభ, ముగింపు సమావేశాలు నిర్వహించనున్నట్లు జివియంసి కమిషనర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు.

తొలుత వేసవి క్రీడా శిక్షణాశిబిరం గోడ పత్రికను మంత్రి గంటా శ్రీనివాసరావు, శాసనసభ్యులు వెలగపూడి రామక్రిష్ణబాబు, బండారు సత్యనారాయణమూర్తి, పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు) పల్లా శ్రీనివాసరావు, జివియంసి కమిషనర్ ప్రవీణ్‌కుమార్, డైరక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ డా.వై.శ్రీనివాసరావు, విఆర్‌కె ప్రసాద్‌లు ఆవిష్కరించారు.

]

డైరక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ డా.వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆసక్తిగల క్రీడాకారులు వారికి దగ్గరలోని క్రీడా ప్రాంగణం, స్టేడియంలలో పేర్లను నమోదు చేసుకోవాలని, వివరాలను ఫోన్‌నెంబర్ 0891-2732410/ 0891-2732410 కు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## SUMMER ACTION PLAN 2016
## ABSTRACT

| Sl. No. | Description of Item | Estimate Cost (Rs. In Lakhs) | Remarks |
|---|---|---|---|
| 1 | Transportation of Water through Tankers | 69.72 | 80 Additional tanker trips proposed in the summer in addition to the 456 normal tanker trips being plied. |
| 2 | New hand bore wells | 153.09 | 254 new hand bore wells proposed in the summer. |
| 3 | Existing Bore well repairs | 23.40 | Procurement of bore well spares for repairs. |
| 4 | Pipe line maintenance materials | 47.98 | Spares required for attending leakages of pipe lines etc. |
| 5 | Pumping Machinery & other Electrical installation repairs | 35.60 | Repairs to the existing pumping machinery to make all stand byes in working condition. |
| 6 | Other miscellaneous works like replacement valves, flushing of bore wells, etc. | 86.83 | Flushing of bore wells, replacement of wornout valves etc. |
| | Total | 416.62 | |
| 7 | GVMC share towards dead storage pumping cost of 10.5 Cr | 350.00 | |
| | Grand Total | 766.62 | |

## వీధికుక్కల నియంత్రణకు శాశ్వత పరిష్కార చర్యలు

- కమిషనర్ ప్రవీణ్‌కుమార్

- కెన్నల్స్ పరిశీలనకు కమిషనర్ సుడిగాలి పర్యటన
- గాంధీగ్రాం, కోట నరవ, పెందుర్తి లలో పర్యటన
- రోజుకు 250 కుక్కలకు కుటుంబనియంత్రణ ఆపరేషన్లు
- మూడు నెలల్లో 30 వేల శస్త్ర చికిత్సలు

- జివియంసి పరిధిలో వీధి కుక్కల నియంత్రణకు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకొంటున్నట్లు కమిషనర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. వీధికుక్కల నియంత్రణకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించిన అనంతరం ఆ కుక్కలను నిబంధనల మేరకు సాకడానికి అవసరమైన కెన్నెల్స్ పరిశీలనకు మల్కాపురం గాంధీగ్రాం, కోటనరవ, పెందుర్తిలలో బుధవారం ఆయన సుడిగాలి పర్యటన జరిపారు. ప్రస్తుతంఅందుబాటులో నున్న కెన్నెల్స్, డాక్టర్ల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. మల్కాపురం గాంధీగ్రాంలో ఏర్పాటు చేస్తున్న కెన్నెల్ ను పరిశీలించారు. ఒక వారం రోజుల్లో పనులు పూర్తి చేసి అప్పగిస్తామని ఏ.యం.ఓ.హెచ్ డా.ఎస్ జయరాం తెలిపారు. అనంతరం గాజువాక చెత్త బదిలీ కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న కెన్నెల్స్‌ను పరిశీలించారు. కోట నరవలో వీధి కుక్కల నియంత్రణ కోసం ఏర్పాటు చేస్తున్న కెన్నెల్స్‌ను పరిశీలించారు. 15 రోజులలో పనుల పూర్తి చేయనున్నట్లు వివరించారు. తదుపరి పెందుర్తిలో ఏర్పాటు చేస్తున్న కెన్నెల్స్‌ను పరిశీలించారు. వాటిని ఒక నెల రోజులలో నిర్మించి అందజేయనున్నట్లు అధికారులు వివరించారు.

వీధి కుక్కల నియంత్రణ కోసం 3 నెలల్లో శస్త్ర చికిత్సలు నిర్వహించడానికి ఏజెన్సీ ఏర్పాటుకు టెండర్లు పిలవడం జరిగిందని గురువారం టెండర్లను ఓపెన్ చేసి ఖరారు చేయనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. కోట నరవ లో డాగ్ కెన్నెల్స్ పరిశీలించారు. అక్కడ శస్త్ర చికిత్స అనంతరం కుక్కలకు అమదిస్తున్న సేవలు, వైద్య సదుపాయల కోసం అడిగి తెలుసుకొన్నారు. వీధికుక్కల సమస్యలను శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకొంటున్నారని పేర్కొన్నారు.

పర్యటనలో కమిషనర్ వెంట ఏ.యం.ఓ.హెచ్ డా.ఎస్.జయరాం, డా.సింహాద్రప్పడు, ఇ.ఇ రాంమోహన్, శివప్రసాద్, రామక్రిష్ణ, ఏ.ఇ శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## <u>చిలకపేట వాసులను ఆదుకొంటాం</u>

\- కమిషనర్ ప్రవీణ్‌కుమార్

- 30 సంవత్సరాలు పైబడిన గృహాలు కనుక శిథిలమయ్యాయి.
- వేరొక ప్రాంతానికి తరలివెళితే నూతన గృహసముదాయం
- ప్రాణాపాయం దృష్ట్యా జివియంసికి సహకరించాలి
- సంఘటన దురదృష్టకరం - వాడవీధి కుటుంబాలకు పరామర్శ

\- జివియంసి పరిధిలోని చిలకపేట వాడవీధిలో ఇంటి పై కప్పు కూలడంతో గాయపడ్డ బాలుని కుటుంబాన్ని జివియంసి కమిషనర్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం పరామర్శించారు. బాలుని బాగోగులు తెలుసుకొన్నారు. ఈ సందర్భమగా కాలనీలోని అన్ని గృహాలను పరిశీలించి 30 సంవత్సరాలు పైబడినందున నివాసానికి పనికిరావని, వర్షాకాలం అయితే మరింత ప్రమాదకరమని అభిప్రాయపడ్డారు. దగ్గరలోని వెరోక ప్రదేశానికి తరలివెళ్ళడం, లేదా అద్దెకు తీసుకొని ఖాళీ చేస్తే వారందరికి గృహాలు నిర్మించనున్నట్లు కమిషనర్ తెలిపారు. నిర్మాణం పూర్తి కావడానికి ఒక సంవత్సరం పడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కమిషనర్‌కు విన్నవించుకుంటూ ఎక్కడైనా కాలనీలో గృహాలు తాత్కాలికంగా నివాసానికి అనుమతించాలని, 64 మంది ఖాళీచేసి గృహసముదాయం నిర్మాణానికి దోహదపడతాయని విజ్ఞప్తి చేశారు. పరిశీలించవలసినదిగా యుసిడి ప్రాజెక్టు డైరక్టర్ డి.శ్రీనివాసన్‌ను ఆదేశించారు. అనంతరం వెలంపేట లక్ష్మీనగర్‌లోని స్లమ్‌ను సందర్శించారు. ఆ కాలనీలోని స్లమ్‌లో 173 మంది నివాసముంటున్నట్లు పేర్కొన్నారు. శిథిలమైన గృహాలు ఏ క్షణంలోనైనా ప్రమాదానికి కారణం కానున్నందున అమదరు జివియంసికి సహకరించాలని వీలైనంత త్వరగా గృహాలను ఖాళీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల ప్రమాదానికి గురైన బాలుని, అతని తల్లిదండ్రులను పరామర్శించి దురదృష్ట సంఘటనగా పేర్కొన్నారు. పద్మానగర్‌కు చెందిన సమిష్టి స్వచ్ఛంద అధ్యక్షులు కొల్లు సింహాచలం, స్ధానికులు కమిషనర్‌కు వివరాలు తెలిపారు.

తొలుత క్షేత్ర పర్యటనలో జగదాంబ, వాచ్‌హౌస్, పోలీసు బ్యారక్స్, డాల్ఫిన్ జంక్షన్, చిలకపేట, వెలంపేట, లక్ష్మినగర్‌లలో పర్యటించి పలు సూచనలు చేశారు.

పర్యటనలో ఏడి(హెచ్) దామోదర్, జోనల్ కమిషనర్ బాపిరాజు, ఇ.ఇ మహేష్, ఏయంఓ హెచ్ డా.మురళి మోహన్, ఏసిపి జయరాం,ఏపిడి నాగమణి, ఏ.ఇ మహేష్, స్రవంతిలు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్, బాబుజగజ్జీవన్ రామ్‌లు మహోన్నత వ్యక్తులు, చిరస్మరణీయులు

- కమిషనర్ ప్రవీణ్‌కుమార్

- భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్, దళిత బాంధవుడు, ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్‌లు మహోన్నతవ్యక్తులు, చిరస్మరణీయులని జివియంసి కమిషనర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో జివియంసి యస్.సి., యస్.టి., ఎంప్లాయిస్ యూనియన్ నిర్వహించిన డా.బి.ఆర్.అంబేద్కర్ 125 వ జయంతి, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 109 వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఐక్యరాజ్యసమితి ఇటీవల డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం అతని గొప్పతనానికి, దార్శనికతకు నిదర్శనంగా పేర్కొన్నారు. బాబు జగజ్జీవన్‌రాం ఉప ప్రధానిగా దేశానికి, దళితులకు చేసిన సేవలు ప్రశంసనీయమని, ఆదర్శనీయమని పేర్కొన్నారు.

కార్యక్రమానికి అదనపు కమిషనర్ (ప్రాజెక్టులు) ఎన్.మోహనరావు అధ్యక్షతవహించి వారి సేవలను కొనియాడారు. అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస మూర్తి, వ్యయ పరిశీలకులు వై.మంగపతిరావు, యూనియన్ అధ్యక్షులు పి.రమేష్, యస్.సి., యస్.టి సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కృపానందం, మునీశ్వరరావులు డా.బి.ఆర్.అంబేద్కర్, బాబుజగజ్జీవన్ రామ్‌లను దళిత బాంధవులుగా, రాజ్యాంగ నిర్మాత, రచయతలుగా, సంక్షేమ రాజ్యం, సామాజిక న్యాయం కోసం పోరాడిన వ్యక్తులుగా కొనియాడారు.

తొలుత వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యస్.ఇ మరియన్న, కొప్పుల వెంకటరావు, డిసిఆర్.వి.రవీంద్ర, ఇఇలు రాజేంద్రకృష్ణ, రామక్రిష్ణ, కె.వేణుగోపాల్ డి.ఇ.ఓ.సి.ఉషారాణి, సూపరింటెండెంట్ ఐ బాబురావులు పాల్గొన్నారు. ప్రముఖ వక్త రవి సిద్దార్ధ అంబేదకర్, జగజ్జీవన్ రామ్‌లు స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యానంతరం దేశానికి, దళితులకు చేసిన సేవలను, కార్యక్రమాలను గురించి వివరించారు.

అనంతరం జివియంసి కమిషనర్ ప్రవీణ్‌కుమార్ ఉత్తమ సేవలు, స్మార్ట్‌సిటీ రూపకల్పనకు చేసిన కృషికి గాను సన్మానించారు.

## చారిత్రక, వారసత్వ కట్టడాలు, భవనాల పరిసరాల పరిశుభ్రత రోజువారి కార్యక్రమాలు

- కమిషనర్ ప్రవీణ్‌కుమార్

- జివియంసి పరిధిలో ఏప్రిల్ 16 నుండి 30వ తేది వరకు స్వచ్ఛ భారత్ మిషన్ కాల పట్టికననుసరించి చారిత్రక, వారసత్వ కట్టడాలు, భవనాల పరిసరాలను పరిశుభ్రపరచడానికి కాలపట్టిక రూపొందించినట్లు కమిషనర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. జోన్-2 లో ఏప్రిల్ 20 న పార్క్ హోటల్ ఎదురుగా నున్న రైల్వే అతిథి గృహం, 22న విశాఖ మ్యూజియం డచ్ బిల్డింగ్, 23న ఆర&.కె.బీచ్ కాళీమాత టెంపుల్, 25 విక్టరీ ఎట్ పీ వార్ మొమోరియల్ 29న పార్క్ హోటల్ వెనుక ఐట్ హౌస్ ప్రాంతాలలో పరిశుభ్ర కార్యక్రమాలు నిర్వహిస్తారు.

జోన్ -5 లో 23వ తేదీన అప్పికొండ శివాలయం, 24న గంగవరం కొండ ప్రాంతం, జోన్-6 లో 19న సింహాచల అప్ హిల్ ప్రాంతం, 23న సింహాచలం టూల్ గేట్ టు అప్ హిల్స్, 28న సింహాచలం పుష్కరం పరిసరాలు, 30 న సింహాచలం కలశం నుండి తొలిపావంచా వరకు పరిశుభ్ర కార్యక్రమాలు నిర్వహిస్తారు.

స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను సాధించడానికి అందరు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## జివియంసి కి చెందిన అన్ని ఫైళ్ళును పదిరోజులలో డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

- కమిషనర్ ప్రవీణ్‌కుమార్

- జివియంసికి చెందిన అన్ని ఫైళ్ళను పదిరోజులలో డిజిటలైజేషన్ పూర్తి చేయాలని జివియంసి కమిషనర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కాన్ఫరెన్స్ హాలులో ఇ-ఫైలింగ్ విధానం పై అధికారులతో గురువారం ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరు విభాగాధిపతులు, సంబంధిత సూపరింటెండెంట్లు, ప్రస్తుతమున్న కరెంట్ ఫైల్స్ , రన్నింగ్ ఫైల్స్ ను డిజిటలైజ్ చేయటానికి సిబ్బందిలో ఒకరికి బాధ్యత అప్పగించాలని పేర్కొన్నారు. రోజుకు 400 ఫైల్స్ డిజిటలైజ్ చేస్తున్నందున తదనుగుణంగా రోజువారి కార్యాచరణ ప్రకారం బాధ్యతవహించాలని కోరారు. డిజిటలైజేషన్ వలన అవసరమైనప్పుడు ఆ ఫైల్స్‌ను తెరచి చూసుకోవచ్చునని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న కాగితపు ఫైళ్ళు స్టోర్ రూం లో దొంగతనానికి , అగ్ని ప్రమాదానికి చెదలపట్టడానికి అవకాశముంటుందని అదేవిధంగా ఫైళ్ళను ట్యాంపరింగ్ చేయడానికి అవకాశముంటున్నందున ఇ-ఫైలింగ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మొత్తం 13,782 ఫైళ్ళుకు గాను 8,41,252 పేజీలను డిజిటలైజ్ చేయడానికి నిర్ణయించినట్లు పేర్కొన్నారు. విభాగాధిపతులవారీగా , జోనల్ వారీగా ఫైళ్ళ వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు జివివియస్ మూర్తి, ఎన్.మోహనరావు, ఎస్.ఇ మరియన్న, వ్యయపరిశీలకులు వై.మంగపతిరావు, డిసిఆర్ వి.రవీంద్ర, పిడి యుసిడి శ్రీనివాసన్ అందరు కార్యనిర్వాహక ఇంజనీర్లు, జోనల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## మే 31 నాటికి బిపియస్ ప్లానులను క్లియర్ చేయాలి

- కమిషనర్ ప్రవీణ్‌కుమార్

- బిపియస్ (బిల్డింగ్ ఫీనలైజేషన్ స్కీమ్) ప్లానులను మే 31 నాటికి క్లియర్ చేయనున్నట్లు జివియంసి కమిషనర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు, విశాఖపట్నం బిల్డర్స్ అసోసియేషన్, సర్వేయర్లు, ఆర్కిటెక్టులతో గురువారం కాన్ఫరెన్స్ హాలులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆన్‌లైన్ విధానం ద్వారా ప్లానులను మంజూరు చేయడానికి సాఫ్ట్‌వేర్ రూపొందించినట్లు పేర్కొన్నారు. గత సమావేశం నాటికి 11 అంశాలను అప్‌లోడ్ చేయడంలో సమస్యలు ఎదురవుతున్నాయని బిల్డర్స్, సర్వేయర్లు, తెలియజేయడంతో వాటిలో 7 అంశాలను పరిష్కరించారని వెల్లడించారు. నాలుగు అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళటం జరిగిందని, ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. అన్ని సమస్యలను పరిగణనలోకి తీసుకొని బిపియస్ ప్లాన్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు. భవన నిర్మాణ రంగం లో బిల్డర్స్ ఎంతో ప్రాధాన్యత కలిగిన వారని వారి సమస్యలను సామరస్యంగా పరిశీలించి పరిష్కరించనున్నట్లు వెల్లడించారు.

సమావేశంలో సిసిపి డి.వెంకటరత్నం, అందరు డిసిపిలు, ఎసిపిలు, బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు, సర్వేయర్లు, ఆర్కిటెక్టులు పాల్గొన్నారు.



## విద్యాశ్రీ పథకానికి ఐ.డి.బి.ఐ బ్యాంక్ లక్ష వితరణ

- కమిషనర్ ప్రవీణ్‌కుమార్

జివియంసి ఉన్నత పాఠశాలల్లో పదవతరగతిలో విద్యనభ్యసించి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ఇంటర్మీడియెట్ లో కార్పొరేట్ విద్యనందించడానికి విద్యాశ్రీ పథకం అమలు చేస్తున్నట్లు కమిషనర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. సదరు పథకానికి కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ క్రిమద ఐ.డి.బి.ఐ బ్యాంక్ బుధవారం ఒక లక్ష రూపాయలను చెక్కురూపంలో జనరల్ మేనేజర్ శరత్ కామత్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు వి.ఉమ, పి.రాజశేఖర్‌లు అందజేశారు. కార్యక్రమంలో బాల్యం ప్రాజెక్టు అధికారి రత్నకుమార్ పాల్గొన్నారు.

## నగర రవాణా వ్యవస్థ, ట్రాఫిక్, భద్రతపై సమగ్రంగా కార్యాచరణ

- కమిషనర్ ప్రవీణ్‌కుమార్

స్మార్ట్ సిటీస్‌లో భాగంగా నగర రవాణా వ్యవస్థ, ట్రాఫిక్, భద్రతపై సమగ్రంగా కార్యాచరణ రూపొందించాలని జివియంసి కమిషనర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం తన ఛాంబర్‌లో స్మార్ట్ సిటీస్, ట్రాఫిక్, భద్రత పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో సిగ్నలింగ్, సి.సి.కెమేరాలు ఏర్పాటు అంశాలపై చర్చించారు. సమావేశంలో స్మార్ట్‌సిటీస ట్రాఫిక్, రవాణా వ్యవస్థకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# వారానికి ఒక సారి డ్రైడే పాటిద్దాం - మలేరియా నుండి రక్షణ పొందుదాం

- కమిషనర్ ప్రవీణ్‌కుమార్

- దోమల నివారణ ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా నివారణ
- కొద్ది పాటి ముందు జాగ్రత్తలతో ఆరోగ్యవంతమైన జీవితం
- ప్రజలు చైతన్యవంతం అప్రమత్తం కావాలి

వారానికి ఒకరోజు డ్రైడేను పాటించడం ద్వారా మలేరియా నుండి రక్షణ పొందాలని జివియంసి కమిషనర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. రెల్లివీధి కమ్యూనిటీ హాలులో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా సోమవారం ఆయన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమలను నివారించడానికి ఇంటా, బయట నీరు, మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసకోవాలని, తద్వారా మలేరియా డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల బారినుండి రక్షించుకోవచ్చునని అభిలషించారు. కొద్ది పాటి ముందు జాగ్రత్తలు పాటించడం ద్వారా వ్యాధులను నివారించుకోని ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చునని హితవు పలికారు. ప్రజలు చైతన్యవంతమై, అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షతవహించిన నాలుగవ జోన్ ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీ మోహన్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన వాతావరణానికి పరిసరాల పరిశుభ్రత అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బయాలజిస్ట్ వై.వి.మణి మాట్లాడుతూ 2014 నుండి 2016 వరకు నిర్వహించిన కార్యక్రమాల గురించి వివరించారు.

కార్యక్రమంలో డా.సంజీవి, డా.మాధురి జోనల్ కమిషనర్ బాపిరాజు, మలేరియా విభాగం సిబ్బంది, ప్రజారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

తొలుత నీటి నిల్వ వలన దోమలవ్యాప్తి, నివారణ, తీసుకోవలసిన మందులు, ముందు జాగ్రత్త కోసం ఏంటి లార్వెల్ ఆపరేషన్స్, ఫాగింగ్, గంబుషియా చేపలు, దోమతెరలు వినియోగం వంటి అంశాలతో అందరికి అర్ధమయ్యేరీతిలో ఎగ్జిబిషన్‌ను కమిషనర్ ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు.



## విశాఖ నగరానికి నిరంతరాయంగా త్రాగునీటి సరఫరాకు చర్యలు

- కమిషనర్ ప్రవీణ్‌కుమార్

- కాటేరు పంపింగ్, ఏలేరు రిజర్వాయర్ల సందర్శన

· విశాఖ నగరానికి నిరంతరాయంగా త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకొంటున్నట్లు జివియంసి కమిషనర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం రాజమండ్రి నగరంలోని కాటేరు గోదావరి పంపింగ్ కేంద్రం, ఏలేరు రిజర్వాయర్లను సందర్శించి నీటి పంపింగ్‌ను పరిశీలించారు. నీటి పంపింగ్‌లో పాటించాల్సిన జాగ్రత్తలను గూర్చి ఇంజనీరింగ్ అధికారులకు వివరించారు. పర్యటనలో వాటర్ వర్క్స్ పర్యవేక్షక ఇంజనీర్ ఆనందరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ రాజరావు, విస్కో అడ్వయిజర్ జగన్ మోహన్ రావులు పాల్గొన్నారు.

## నీటివనరుల సమర్థ నిర్వహణపై ప్రతి ఒక్కరూ చైతన్యవంతం కావాలి

- ఇనిస్టిట్యూట్ ఆఫ్ సస్పయినబుల్ కమ్యూనిటీ
ప్రతినిధి డబ్ల్యు. టేలర్

· నీటివనరుల సమర్ధ నిర్వహణ, పొదుపు, నిల్వపై ప్రతి ఒక్కరూ చైతన్యవంతం కావాలని ఇనిస్టిట్యూట్ ఆఫ్ సస్పయినబుల్ కమ్యూనిటీ ప్రతినిధి డబ్ల్యు టేలర్ పేర్కొన్నారు. జివియంసి కాన్ఫరెన్స్ హాలులో సోమవారం యు.ఎస్.ఎంబసీ బిల్డింగ్ స్మార్ట్ సిటీస్ త్రు ఎడ్యుకేషన్ లింకేజి ప్రోగ్రాం క్రింద వాటర్ సెక్టర్ మేనేజిమెంట్ ఇన్ స్మార్ట్ సిటీస్ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్రాగునీటి సరఫరా, మురుగు నీరు నిర్వహణ, స్టార్మ్ వాటర్ నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై విశ్లేషణ గావించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అన్ని రకాల నీటిని సమర్థవంతంగా నిర్వహించడానికి, స్మార్ట్ సిటీస్ కార్యాచరణ అమలు చేయనున్నట్లు వివరించారు. నీటిని పొదుపుగా వాడడం, ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీరు నిల్వ, స్టార్మ్‌వాటర్ నిల్వకు సరైన చెరువులు వినియోగించి నిల్వ చేయవలసిన ఆవశ్యకతను గురించి తెలిపారు. జివియంసి వాటర్ సప్లయి పర్యవేక్షక ఇంజనీర్ పి.ఆనందరావు నగర పరిధిలోని నీటి సరఫరా వివరాలను, యుజిడి పర్యవేక్షక ఇంజనీర్ యం.వెంకటేశ్వరరావు భూగర్భ డ్రయినేజి వ్యవస్థ, స్యూవరేజి ట్రిట్‌మెంట్ ప్లాంట్లు గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

కార్యక్రమానికి అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి అధ్యక్షత వహించారు. ఏ.యు సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ పి.వి.వి. ప్రసాదరావు, డా.వి.యస్.ఆర్.కె ప్రసాద్, ప్రొఫెసర్ బాలక్రిష్ణ, డా.జి.మునిరెడ్డి, కాలుష్య నివారణ సంస్థ ఇ.ఇ ఆర్.లక్ష్మి నారాయణ తదితరులు పలు సూచనలు చేశారు.

అవగాహనా సదస్సులో ప్రాంతీయ మున్సిపల్ పరిపాలన సంచాలకులు పి.శాజ్యోతి, అదనపు కమిషనర్(ప్రాజెక్టులు) ఎన్.మోహనరావు, అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్ ఎస్ వర్మ అందరు కార్యనిర్వాహక, ఉపకార్యనిర్వాహక, సహాయ ఇంజనీర్లు, అందరు జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్‌లు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మే 5 నుండి వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు

- కమిషనర్ ప్రవీణ్‌కుమార్

- మే 5 న స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవం
- 40 క్రీడాంశాలలో యువతీ, యువకులకు శిక్షణ
- దగ్గరలోని క్రీడా శిక్షణా కేంద్రాలలో పెర్ల నమోదు చేసుకోవాలి
- మే 28వ తేదీన వేసవి క్రీడా శిక్షణా శిబిరాల ముగింపు సమావేశం
- క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదం

- జివియంసి పరిధిలోని 235 కేంద్రాలలో మే నెల 5వ తేది నుండి 20 రోజులపాటు క్రిడా శిక్షణాశిబిరాలను నిర్వహించనున్నట్లు కమిషనర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. మే నెల 5వ తేదీన స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ప్రారంభ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 40 క్రీడాంశాలో యువతీ యువకులకు శిక్షణనిస్తారని పేర్కొన్నారు. ఆసక్తిగల యువతీ యువకులు వారికి దగ్గరలోని క్రీడా శిక్షణా కేంద్రాలలో పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా మే నెల 28వ తేదీన వేసవి క్రీడా శిక్షణా శిబిరాల ముగింపు కార్యక్రమం స్వర్ణభారతి ఇండోర్ ఆడిటోరియంలో ఉంటుందని వెల్లడించారు. క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని అభిలషించారు. వేసవి క్రీడా శిక్షణా శిబిరాలలో సుమారు 4000 మందికి శిక్షణనివ్వడానికి నిర్ణయించినట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 0891-2732410/ 0891-2732410 కు ఫోన్ చేయాలని కోరారు.




*Theam based Cleaning drive at Historical Monuments.*

## <u>అవద నమయాల్లో ఆదుకోడానికి సివిల్ డిఫెన్స్ (పౌర రక్షణ) శిక్షణ</u>

- కమిషనర్ ప్రవీణ్‌కుమార్

- యువత పౌర రక్షణ శిక్షణను పొందాలి
- జివియంసి పరిధిలోని అన్ని జోన్ల నుండి శిక్షణకు యువత
- ప్రకృతి వైపరీత్యాలు, సాధారణ ప్రమాదాలలో సేవలందించడం లక్ష్యం
- పౌర రక్షణలో శిక్షణ పొందితే సంఘ సేవకు సిద్ధమైనట్లే
- జివియంసి ద్వారా యు.ఎన్.డి.పి సంస్థ సహకారం

ఆపద సమయాలలో ఆదుకోడానికి సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ (పౌర రక్షణ సంస్థ) లో యువతీ యువకులు శిక్షణ పొందాలని జివియంసి కమిషనర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. పౌరరక్షణ సంస్థలో 203వ బ్యాచ్‌లో శిక్షణ పొందిన 77 మంది యువతీ యువకులు పాసింగ్ అవుట్ పెరేడ్ లో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భమగా శిక్షణ పొందిన ఫైర్ ఫైటింగ్, ప్రథమ చికిత్స, ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు ప్రమాదాలు సమయాలలో అందించవలసిన సహకారం, నిర్వర్తించ వలసిన కార్యక్రమాలను ప్రదర్శించగా కమిషనర్ తిలకించారు. ప్రతి వార్డు, ప్రతి గ్రామం నుండి 10 నుండి 20 మంది యువతీ యువకులకు పౌరరక్షణ శిక్షణను అందజేయడం వలన ఎంతో భరోసా వస్తుందని అభిప్రాయ పడ్డారు. యువతీ యువకులు శిక్షణను సాంఘిక సేవగా భావిమచి శిక్షణ పొందాలని కోరారు.

స్పెషల్ డిప్యూటి కలెక్టర్ మరియు సివిల్ డిఫెన్స్ కంట్రోలర్ జి.జవహర్‌లాల్ నెహ్రూ మాట్లాడుతూ ఇప్పటివరకు 203 బ్యాచ్‌లకు ఈ సంస్థ ద్వారా పౌరరక్షణ సంస్థ ద్వారా 11,619 మందికి శిక్షణ నిచ్చారని, తన హయాంలో పది బ్యాచ్‌లకు శిక్షణనందించినట్లు తెలియజేశారు. వార్డెన్ సర్వీస్ క్రింద 2451, ఫస్ట్ ఎయిడ్‌కు 3687 ఫైర్ ఫైటింగ్‌లో 5438 మంది ఫస్ట్ ఎయిడ్ క్రింద 43 మంది శిక్షణ పొందినట్లు వెల్లడించారు. అంతకుముందు కమిషనర్ శిక్షణ పొందిన వారు పొందిన శిక్షణాంశముల ప్రదర్శనలను తిలకించారు. అనంతరం శిక్షణ పొందిన వారి నుండి గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికేట్లను అందజేశారు.

కార్యక్రమంలో రిటైర్డ్ డి.యం. అండ్ హెచ్.ఓ డా.పి.రామరావు, డిప్యూటి తహసీల్దార్ ఐజాక్, యస్.దేముడు యుఎన్‌డిపి నగర ప్రతినిధి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల జీవన స్థితిగతులు మరింత మెరుగుపడేలా చూడండి

- మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శి రాజీవ్ గౌబా

- స్మార్ట్ సిటీ ప్రణాళిక అమలును వేగవంతం చేయాలి
- విశాఖపట్నం - కాకినాడలు స్మార్ట్‌సిటీస్‌కు ఎంపికకావడం అభినందనీయం
- విశాఖపట్నానికి ఆర్థిక, అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి
- స్వచ్ఛ సిటీ - స్మార్ట్‌సిటీగా నిరూపించుకొన్న విశాఖ

- విశాఖ ప్రజల జీవన స్థితిగతులు మరింత మెరుగు పడేలా, వేగవంతమైన సేవలు అందించాలని కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ కార్యదర్శి రాజీవ్ గౌబా పేర్కొన్నారు. జివియంసి కాన్ఫరెన్స్ హాలులో విశాఖపట్నం - కాకినాడ స్మార్ట్‌సిటీ అభివృద్ధి, అమలుపై శనివారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్మార్ట్ సిటిగా విశాఖపట్నం - వివిధ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆంధ్రప్రదేశ్ ఎంతో ప్రాముఖ్యత సంతరించుకొన్నట్లు వివరించారు. వచ్చే 15-20 సంవత్సరాలలో విశాఖకు లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశమున్నట్లు అభిలషించారు. విశాఖ - కాకినాడలు స్మార్ట్‌సిటీలుగా మొదటి విడతలో ఎంపికకావడం. ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధికి, ఇతరత్రా అంశాలలో అంతర్జాతీయ నగరంగా రూపొందనున్నట్లు వెల్లడించారు. అధికారులు ఎంతో అంకితభావం, నిరంతర పర్యవేక్షణతో పనులు నిర్వర్తించి స్వచ్ఛ సిటీ - స్మర్ట్‌సిటీగా రూపొందడానికి దోహదపడినట్లు కితాబిచ్చారు.

ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్.కరికాల వలవిన్ ను జిల్లా యంత్రాంగం, జివియంసి అధికారులును ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్ర పురపాలకశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఆర్. కరికాలవలవిన్ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ విశాఖనగరం దేశంలోనే అతివేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని, గమ్యనగరమని పేర్కొంటూ దేశంలోనే శతశాతం ఎల్.ఇ.డి లైట్లను వినియోగించిన ఏకైక నగరం విశాఖగా అభివర్ణించారు. స్వచ్ఛసిటీగా దేశంలోని 75 నగరాలలో ఐదవ స్థానం పొందడం సిబ్బంది అకుంఠిత కృషికి నిదర్శనంగా పేర్కొన్నారు. డిశంబరు నెలాఖరు నాటికి స్మార్ట్‌సిటీ అభివృద్ధి ప్రతిపాదనలను పూర్తి చేసి జనవరి 2017 నుండి పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకొంటున్నట్లు వెల్లడించారు.

జివియంసి కమిషనర్ ప్రవీణ్‌కుమార్ స్మార్ట్ సిటీ ప్రణాళికలు, అమలు తదితర అంశాల గురించి, కాకినాడ మున్సిపల్ కమిషనర్ ఆలీంభాషా కాకినాడ స్మార్ట్‌సిటీ అభివృద్ధి గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ గావించారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.ఎన్.యువరాజ్, వుడా వి.సి టి.బాబురావు నాయుడు, సిటీ పోలీసు కమిషనర్ అమిత్‌గార్గ్‌లు ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వ స్మార్ట్‌సిటీస్ అదనపు కార్యదర్శి సమీర్‌శర్మ, సంయుక్త కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ అర్బన్ డెవలప్‌మెంట్ ఉపకార్యదర్శి ఎన్.సజేష్‌కుమార్‌లు పలు అంశాలపై వివరాలు అడిగి తెలుసుకొన్నారు.

సమావేశంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ యం.డి డి.మురళీధర్‌రెడ్డి, జివియంసి అదనపు కమిషనర్లు జి.వి.వి.యస్.మూర్తి, ఎన్.మోహనరావు, ఎస్ ఎస్ వర్మ, వ్యయపరిశీళకులు వై.మంగపతిరావు, చీఫ్ సిటీప్లానర్ డి.వెంకటరత్నం పర్యవేక్షక ఇంజనీర్లు డా.వి.చంద్రయ్య, పి.ఆనందరావు, డి.వెంకటేశ్వరరావు, యుసిడి పి.డి శ్రీనివాసన్, ఏ.పి.ఇ.పి.డి.సి.ఎల్, వుడా అధికారులు పాల్గొన్నారు.

## విశ్రాంత జీవితం ఆరోగ్యంగా ఆనందంగా కొనసాగాలి

- అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి

జివిఎంసికి చెందిన, ఆఫీస్ సబార్డినేట్, ఎడ్యూకేషన్ సెక్షన్, వై.చిన్నారావు, ఎలక్ట్రికల్ హెల్పర్, జోన్-5 జి.ముసలయ్య, వాచ్‌మెన్, జోన్-2 జి.రాజు, పి.హెచ్ వర్కర్, జోన్-3, మెయిన్ సూయాజ్‌ఫామ్ రైనా అప్పారావు లు పదవీ విరమణ సందర్భంగా అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి కాన్ఫరెన్స్ హాలులో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణతో చెప్పిన పనిని సకాలంలో నిర్వహించే వారని, విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందారని ప్రశంసించారు. జివియంసి యూనియన్ ప్రెసిడెంట్ పి రమేష్ మాట్లాడుతూ గత ఏడాదిగా రిటైరు అయిన ఉద్యోగులను సముచితంగా సన్మానించుకొంటూ, రిటైర్‌మెంట్ బెనిఫిట్‌లను అక్కడికక్కడే అందజేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా పదవి విరమణ గావించిన వారి సేవలను కొనియాడారు. కార్యదర్శి పద్మనాభరాజు, అదనపు ప్రధాన కార్యదర్శి గొండు సీతారాం, ఉపాధ్యక్షులు కొండ్రు చిన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీలు జివి కుమార్, సతీష్, బి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



Please Send Us Your Valuable Feedback to itadmn.gvmc@gov.in